వరి పురుగు నివారణ చర్యలు చేపట్టాలి

శామీర్‌పేట, ఫిబ్రవరి 13 : రైతులు వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉధృతికి నివారణ చర్యలు చేపట్టాలని ఏడీఏ వెంకట్ రాంరెడ్డి సూచించారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్, మలక్‌పేట వివిధ గ్రామాల్లో వరి పంటల ఆశిస్తున్న కాండం తొలిచే పురుగు ఉధృతిని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఈ పరుగు ఉధృతి నివారణకు రైతులు నారుమడిలో నాటు వేసే వారం ముందు కార్బోఫ్యూరాన్ 3జీ గులికలు, 1 బ్యాగ్ వేయాలన్నారు. నాటు వేసిన 15 రోజుల్లో కార్పస్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 10 కిలోలు లేదా పెటెరా గుళికలు 4 కిలోలు ఇసుకలో కలిపి చల్లాలన్నారు. ఉధృతి ఆధికంగా కనిపిస్తే కార్పస్ హైడ్రోక్లోరైశ్ 400 గ్రాములు ఎకరాకు కోరాజిన్ 60 ఎంఎల్ ఎకరాకు పిచికారి చేయాలన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

ఘట్‌కేసర్,ఫిబ్రవరి13 : పోచారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో రూ.1కోటి,25లక్షలతో చేపట్టే నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు చైర్మన్ కొండల్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డ్యానాయక్,కౌన్సిలర్లు,కమిషనర్ వేమన రెడ్డి,ఏఈ నరేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- హుడాపార్కు, వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ పనుల పరిశీలన
- సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై ఆరా ..
- మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల తనిఖీ
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ గురించి జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు వివరిస్తున్న బోడుప్పల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి

బోడుప్పల్, ఫిబ్రవరి13: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మంగళవారం పర్యటించారు. నగరపరిధిలో జరుగుతున్న అభివృద్ధి వివరాలను కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. లక్ష్మీనగర్ హుడాపార్కును పరిశీలించిన కలెక్టర్ ..సందర్శకులకు చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ పనులను పరిశీలించి పనులు చురుగ్గా చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. తరువాత డంపింగ్ యార్డును సందర్శించిన ఆయన.. సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై ఆరా తీశారు. చెత్త సేకరణ, జవహర్‌నగర్‌కు తరలించే విషయాలను కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మేనేజర్ నాగేంద్రబాబు, డీఈఈలు బాలమురళి, శారద, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి, మేడిపల్లి తాసీల్దార్ హసీన, ఆర్ఐ సునీత, నాగవల్లి, సర్వేయర్ రూప, సిబ్బంది పాల్గొన్నారు.

పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో..

పీర్జాదిగూడ, ఫిబ్రవరి13: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్‌లోని సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కును మంగళవారం జిల్లా కలెక్టర్ గౌతమ్ .. స్థానిక మేయర్ వెంకట్‌రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఇండ్లలో సేకరించిన తడి, చెత్తతో సేంద్రియ ఎరువు, పొడి చెత్త ను రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగించే విధానాన్ని ఆయన పరిశీలించారు.పార్కులో ఏర్పాటు చేసిన బ్రికెట్, స్క్రీనింగ్ మిషన్ల విధానం ఇతర మున్సిపాలటీలు అనుసరించాలని అధికారులకు సూచించారు. అనంతరం మల్లికార్జున్‌నగర్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి బాలికలతో ముచ్చటించి వసతి గృహంలో భోజన పట్టిక ప్రకారం భోజనం పెడుతున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని విద్యార్థులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ హసీన, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లికార్జునుడి ఉత్సవాలు..

యాప్రాల్‌లోని మల్లికార్జున స్వామి ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే శ్రీ నాగదేవత, శ్రీ రేణుకా ఎల్లమ్మ,పోలేరమ్మకు ప్రత్యేక అలంకరణతో దేవతామూర్తులకు భక్తులకు దర్శనం ఇచ్చారు. అందులో భాగంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

– నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 13

విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి

జవహర్‌నగర్, ఫిబ్రవరి 13: ఆధునిక కాలంలో విద్యార్థులు మొబైల్ వాడకం ఎక్కువైందని, ఫోన్లకు దూరంగా ఉంటూ క్రీడా ప్రపంచంవైపు దృష్టి సారించాలని సీఆర్‌పీఎఫ్ ప్రిన్సిపాల్ డి. అపర్ణ సూచించారు. జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన సీఆర్‌పీఎఫ్ విద్యార్థులకు మంగళవారం క్యాంపస్‌లో అభినంద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన వసంత్, రక్షిత్‌లకు ప్రిన్సిపాల్ అపర్ణ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, పాఠశాల బృందం సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకట్‌రాజు, ఆశాజికుమార్, కిశోర్, గోపాల కృష్ణ, దివ్య, సబీనా, నవనీతరాణి, చంద్రశేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట బాధితులు నిరసన

పీర్జాదిగూడ, ఫిబ్రవరి 13: ఉద్యోగులపై యాజమాన్యం దాడిచేసిన ఘటనలో పోలీసులు పట్టించుకోవడం లేదని పోలీస్‌స్టేషన్ ఎదుట బాధితులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. నగరంలో ఉంటున్న కె.హరిదీప్‌రెడ్డి, మేడిపల్లిలో లాంగ్ డ్రైవ్ కార్ల (రెంటల్ కార్లు) పేరుతో కంపెనీ నిర్వహిస్తున్నాడు. ఆ కంపెనీలో ఉద్యోగులుగా సాయి తరుణ్, ఓబెదు, నితిన్, యోగి, రిషిత, మధుమిత్ర పనిచేస్తున్నారు. అయితే విధులకు గంట ఆలస్యమైనందుకు సదరు కంపెనీ యజమాని ఓ ఉద్యోగి జీతంలో రూ. 500కట్ చేయడంతో ఇందులో ఓ అమ్మాయి ఉద్యోగం మానేసింది. మళ్లీ ఆమె తిరిగి వచ్చి తోటి ఉద్యోగులతో మాట్లాడడంతో వీరంతా ఉద్యోగాలు మానేసి వెళ్లిపోతారేమోనని తెలుకున్న యజమాని, మరికొంత మంది సిబ్బందితో వారిని సోమవారం కంపెనీకి పిలిపించి దారుణంగా మిగతా ఉద్యోగులపై దాడికి పాల్పడి, భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో అదే రోజు పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. అయితే యాజమాయ్యంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మంగళవారం బాధితులు, కుల సంఘాల నాయకులు బాధిత తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్ ఎదుట దాడికి పాల్పడిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. అందులో ఓ గిరిజన అమ్మాయిని కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు బాధితులు తెలిపారు.యాజమాన్యంపై కేసు నమోదు చేశామని తరువాత గిరిజన మహిళ ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు చేసినట్లు సీఐ గోవిందరెడ్డి తెలిపారు.

'గృహజ్యోతి'ని సద్వినియోగం చేసుకోవాలి

ఘట్‌కేసర్,ఫిబ్రవరి13: గృహజ్యోతి పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ సత్యవతి సూచించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ ఎస్టీ కమ్యూనిటీహాల్‌లో నిర్వహిస్తున్న ప్రజాపాలన పత్రాల అనుసంధాన పక్రియను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 15వరకు సంబంధిత పత్రాలను విద్యుత్ శాఖ అధికారులకు అందజేసి వినియోగదారులు నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ వి. ప్రదీప్ కుమార్,వినియోగదారులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు

అబ్దుల్‌రెహాన్‌ను సన్మానిస్తున్న డీఈవో

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13: సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన అబ్దుల్‌రెహాన్‌ను (జడ్పీహెచ్ఎస్ రామంతాపూర్)ను జిల్లా విద్యాధికారి విజయకుమారి ఘనంగా సత్కరించారు. మంగళవారం డీఈఓ కార్యాలయంలో అవార్డులు, సర్టిఫికెట్లను అందిచడంతో ర్యాంకు సాధించుటకు తోడ్పాటును అందించిన టీచర్లు అరుణ్‌జ్యోతిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధన్ రెడ్డి, శ్రీనయ్య, ప్రమీల పాల్గొన్నారు.

కార్మికులకు చీరలు పంపిణీ

రామంతాపూర్,ఫిబ్రవరి 13 : మహిళాదినోత్సవం పుర్కరించుకొని మహిళా గవర్నర్ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజనీనాయుడు జయంతిని మంగళవారం రామంతాపూర్ డివిజన్‌లోని పద్మశాలి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులను ప్రోత్సహిస్తూ అభినందన సభ ఏర్పాటు చేశారు. హూజురాబాద్ మాజీ శాసన సభ్యులు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బండారు శ్రీవాణి పాల్గొన్నారు. అనంతరం సామూహిక సహపంక్తి భోజనం చేశారు.మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌గాంధె,తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఉప్పల్, ఫిబ్రవరి 13 : నిజి షోటోకాన్ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిఫ్-2024 పోటీలు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం విశాఖపట్నంలో ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఎస్‌పీఎంవీ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో హబ్సిగూడ కేడీఆర్ బిట్స్ త్వైకాండో అకాడమి విద్యార్థులు పలు విభాగాల్లో మెడల్స్ సాధించారు. కటాస్, కొమ్ముతే విభాగంలో గోల్డ్, 3 సిల్వరణ్, 12 బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను సీనియర్ మాస్టర్ దయాకర్, హేమంత్ మాస్టర్, సురేష్ మాస్టర్, వేణు మాస్టర్, రాజు, ఉదయ్, తదితరులు ప్రశంసించారు.

పతకాలు, మెడల్స్, ప్రశంసా పత్రాలు సాధించిన విద్యార్థులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్, ఫిబ్రవరి 13: మరమ్మతుల కారణంగా 33-11కేవీ మేడ్చల్ టౌన్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోనని 11కేవీ జ్యోతినగర్ ఫీడర్‌లో బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జ్యోతినగర్, మార్కేల్ ఏరియా, కిందిబస్తీ, చాకలి బస్తీ, బ్యాంక్ కాలనీ, సంతోషి మాతా లైన్ బృందావన్ కాలనీ, ఇంద్రానగర్ కాలనీ, మేడ్చల్ పట్టణంలో విద్యుత్ సరఫరా ఉండదని ఉండదు.

శామీర్‌పేట: అలియాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి 33-11కేవీ సంపన్‌బోల్ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

ఉదయ సాహితి సంస్థ అధ్యక్షుడిగా తులసి నియామకం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 13: ఉదయ సాహితి (సాహిత్య వికాస వేదిక) జంటనగరాల శాఖ అధ్యక్షుడిగా మల్కాజిగిరి యువ కవి, రచయిత తులసివెంకట రమణా చార్యులు, ప్రధాన కార్యదర్శిగా కవి, రచయిత్రి అధ్యాపకురాలు మూర్తి శ్రీదేవితో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉదయ సాహితి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు దాస్యం లక్ష్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు. జంట నగరాల శాఖ అధ్యక్షులుగా నాకు ఈ బాధ్యతలు అప్పగించిన ఉదయ సాహితి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు దాస్యం లక్ష్యయ్య, దాస్యం సేనాధిపతికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నల్లగొండకు తరలిన గులాబీ దండు

రామంతాపూర్: హబ్సిగూడ డివిజన్ నుంచి సభకు వెళ్తున్న బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఘట్‌కేసర్ ఔటర్ రింగ్‌రోడ్డు టోల్‌ప్లాజా నుంచి వెళ్తున్న బీఆర్ఎస్‌నేత భద్రారెడ్డి

కృష్ణా బేసిన్ ప్రాజెక్ట్‌లను కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కేఆర్ఎంబీ) కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని, అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలో నల్గొండ బహిరంగ సభకు మంగళవారం భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు బహిరంగ సభకు తరలివెళ్లారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ. వివేకానంద్, మర్రి రాజశేఖర్‌రెడ్డి వెళ్లారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల నుంచి బస్సుల్లో వేలాది సంఖ్యలో తరలివెళ్లారు. కృష్ణాజలాలు మన హక్కు అని దీనిపై దేనికైనా కేసీఆర్ నిర్వహించే ఉద్యమానికి మద్దతుగా ఉంటామని శ్రేణులు స్పష్టం చేశారు.ఆయా ప్రాంతాల్లో సభకు వెళ్లే వాహనాలను ఎమ్మెల్యేలు జెండా ఊపి ప్రారంభించారు. – మేడ్చల్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ):

మల్కాజిగిరి చౌరస్తాలో నాయకులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

బోడుప్పల్: పట్టణ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు

మల్కాజిగిరి: వెంకటాపురం డివిజన్ భూదేవినగర్ నుంచి సభకు బస్సులో వెళ్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

చర్లపల్లి: చర్లపల్లి డివిజన్ నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మేడ్చల్ కలెక్టరేట్: బహిరంగ సభకు వెళ్తున్న నాగారం చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు

ఉప్పల్: చిలుకానగర్ నుంచి తరలివెళ్తున్న కార్పొరేటర్ గీత, నేతలు

పీర్జాదిగూడకార్పొరేషన్ నుంచి మేయర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

శామీర్‌పేట: నల్లగొండ సభకు వెళ్తున్న శామీర్‌పేట, మూడుచింతలపల్లికి చెందిన పార్టీ శ్రేణులు



నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్, నేరేడ్‌మెట్ డివిజన్ , గౌతంనగర్ డివిజన్‌నుంచి వెళ్తున్న కార్యకర్తలు

కీసర: కేసీఆర్ సభకు తరలివెళ్లిన మండల బీఆర్ఎస్ నేతలు

PUBLIC NOTICE

It is hereby informed to the General Public that my clients 1. Sri Lalith kumar Reddy Abbavaram, S/o. Sri Ram Mohan Reddy Abbavaram, R/o. H.No. 7-1-217/B-108, Central Park Apartments, No.1,Nature cure Hospital Road, Ameerpet, Hyderabad-5000 016, 2. Sri K. Nagaraja Reddy, S/o. Sri K. Srinivasulu Reddy, R/o. H.No.3-35, Arepalle, Rangampet, Chandragiri, Chittoor District, Hyderabad-517 102 and 3. Sri A. Srinivas Goud, S/o. Sri A. Laxminarayana Goud, R/o. H.No. 7-1-326, Balkampet, Sanjeevreddy Nagar, Hyderabad-500038, entered into agreement of sale with 1.Sri Magam Anil Reddy, S/o. Sri M. Narshima Reddy, R/o. H.No.6-59, Anthaipally Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, Telangana, 2. Sri Avala Narshima, S/o. Sri Avala Kistaiah, 3. Sri Avala Dasharath, S/o. Sri Avala Narshima, 4. Sri Avala Krishna S/o. Sri Avala Narshima Sl.No.2,3 & 4 are R/o. H.No. 6-38, Anthaipally Village, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, Telangana, in respect of the Schedule of Property, by payment of substantial sale consideration.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of property bearing open place of H.No. 6-49, admeasuring 265.0 Sq. yards or 221.54 Sq meters, in Gramakantam Situated at Anthaipally Village, Thumkunta Grampanchayat, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, Telangana State And bounded by: NORTH: House of B.Pentaiah & House of M.Krishnaveni, SOUTH: Village Road (Internal), EAST:House of M.Krishnaveni WEST: 100' Wide Road (Ghatkesar to Shamirpet).

In this regard, if any person/persons/financial institutions/bankers/ Public or private organizations, having any right(s), title(s), interest(s) or claim(s) or whatsoever in nature over the above mentioned schedule of property, may please to contact the undersigned along with relevant original documents within Seven (07) days from the date of publication. Otherwise, my client will proceed for registration of Sale Deed or any other Deed or deeds and thereafter no claims or objections will be entertained and the same will be treated as null and void.

Sd/- G.SAI SOURISH RAO
Advocate
NEERAJA NILAYAM,
Ashok Manipuri Colony,
Sanikpuri, E.C.I.L Post,
Hyderabad-500 062.
Cell : 8686777222